## టెలిమానస్ ద్వారా
# ఉచిత కౌన్సిలింగ్

**టోల్ ఫ్రీ 14416 నంబర్‌ను సంప్రదించాలి**

**పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ విజయేంద్రబోయి**



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ విజయేంద్రిబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** వివిధ రకాల మానసిక ఒత్తిడికి గురైన వారికి ఉచిత కౌన్సిలింగ్ ఇచ్చేందుకు గాను రాష్ట్ర కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో టెలిమానస్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. టెలిమానస్‌పై రూపొందించిన గోడపత్రికను సోమవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక ఒత్తిడిలో ఉన్నవారు, పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు, తాగుడు మానలేక ఒత్తిడితో ఇబ్బంది పడుతున్నవారు, ఇతర మానసిక సమస్యలతో బాధపడేవారు ఉచిత కౌన్సిలింగ్ కోసం టెలిమానస్ ద్వారా సంప్రదించవచ్చని, ఇందుకుగాను రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలనుకున్న వారు 14416 నంబర్‌కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పద్మజ, ప్రోగ్రాం అధికారి భాస్కర్‌నాయక్, ఆర్డీఓ, నవీన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను సత్వరమే
# పరిష్కారం చేయాలి..

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**



ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 60ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తోపాటు అదనపుకలెక్టర్లు శ్రీనివాస్‌రావు, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు...

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** వివిధ సమస్యలపై ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ హెచ్చరించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 167 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చి ఫిర్యాదులు అందజేస్తున్నారని, వీటిని ఆయా విభాగాల అధికారులకు వెంటనే పంపి పరిష్కార మార్గాలు చూపాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు వీటిని పరిశీలించాలని సూచించారు. వివిధ శాఖలకు చెందిన సమస్యలపై వచ్చిన ఫిర్యాదు ఆయా శాఖలకు పంపించి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కరానికి ఆయా శాఖలో ఉన్నతాధికారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో పీడీడీఆర్డీఏ చిన్న ఓబులేష్, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్‌అలీ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## చిన్న సమస్యలతో
# జీవితాలు నాశనం చేసుకోవద్దు

**రాజీమార్గమే రాజమార్గం.. 28న మెగా లోక్‌అదాలత్**

**మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దు. ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉండాలి రాజీమార్గమే రాజమార్గం అని జిల్లా ఎస్పీ జానకి అన్నారు. ఈనెల 28న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా ఎస్పీ సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిఎస్పీలు, సిఐలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాజీపడే కేసులలో తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీపడేలా సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. రాజీపడే కేసులలో రాజీపడేటట్లు ఫిర్యాదుదారుడు ముద్దాయి ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. మెగాలోక్ అదాలత్‌లో సాధ్యమైనంత వరకు ఎక్కువ కేసులు రాజీ చేయించాలన్నారు. రాజీ పడదగిన కేసుల్లో ఉన్న వారిని పిలిపించి చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు. రాజీమార్గం రాజమార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని సూచించారు. ఇట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ట్రాఫిక్ చలాన్లు, ఇతర చిన్నచిన్న గొడవల కేసులన్నింటిలోనూ పరిష్కారం జరుగుతుందని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డివిజన్ స్థాయి క్రీడలను ప్రారంభించిన మంత్రి జూపల్లి

**కొల్లాపూర్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** పట్టణంలో మిని స్టేడియంలో డివిజన్ స్థాయి ఎస్‌జిఎఫ్‌ఐ కబడ్డీ పోటీలను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. 68వ ఎస్‌జిఎఫ్‌ఐ కొల్లాపూర్ డివిజన్ స్థాయి క్రీడలను సోమవారం మంత్రి జూపల్లి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడలలో గెలుపోటములు సహజమని సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రంలో నిర్వహించే పోటీలలో ప్రథమ స్థానంలో నిలవాలని అన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## 30 రోజుల్లో
# పరిష్కరిస్తాం..

**సిగ్నల్‌గడ్డ రోడ్డు విషయమై నేషనల్ హైవే**

**అథారిటీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే**

**వెంటనే చర్యలు తీసుకుంటామన్న అధికారులు**



నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** జడ్చర్ల వాసులకు సంకటంగా మారిన సిగ్నల్‌గడ్డ రోడ్డు సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తామని నేషనల్ హైవే ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి వెల్లడించారు. ఈ విషయం గురించి తాను హైవే అథారిటీ అధికారులతో ప్రత్యేకంగా కలిసి సిగ్నల్‌గడ్డ రోడ్డు గురించి ఫిర్యాదు చేశానని చెప్పారు. జాతీయ రహదారి నంబర్ 167 నిర్మాణ పనుల్లో భాగంగా జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్‌గడ్డ ప్రాంతంలో వంతెనతో పాటుగా రోడ్డును నిర్మిస్తున్నారు. అయితే ఈ నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ ఉదాసీనత, రైల్వేశాఖ నుంచి కొన్ని క్లియరెన్స్‌లు రావాల్సి ఉండటం లాంటి వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం సంవత్సరాల తరబడిగా కొనసాగుతుంది. పనులను కొంత కాలం చేసిన గుత్తేదారు వివిధ కారణాలను చూపుతూ నిర్మాణ పనులను చాలా కాలంగా నిలిపివేయడంతో ఏళ్ల తరబడిగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనుల్లో భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ మార్గంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగడంతో పాటుగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. ప్రత్యేకించి వర్షాల కారణంగా ఈ రోడ్డు గుంతల్లో బురద పేరుకుపోవడంతో ఆ ప్రాంతంలో ప్రజలు తిరగడానికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఈ విషయం గురించి ప్రజలు ఫిర్యాదులు చేసినా ఆయన పట్టించుకులేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అనిరుధ్‌రెడ్డి సోమవారం నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఈ రోడ్డు గురించి ఫిర్యాదు చేశారు. నేషనల్ హైవే అథారిటీ రీజనల్ హెడ్ కృష్ణప్రసాద్‌కు జడ్చర్ల సిగ్నల్‌గడ్డ రోడ్డు దుస్థితిని, ఈ విషయంలో కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యాన్ని గురించి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం సిగ్నల్‌గడ్డ రోడ్డు దుస్థితికి సంబంధించిన ఫొటోలు, విడియోలను కూడా ఆయనకు చూపించారు. ఈ విషయంగా స్పందించిన ఆర్ఓ కృష్ణప్రసాద్ దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటామని,30 రోజుల్లోపుగా సిగ్నల్ గడ్డలో బిటి రోడ్డు వేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అనిరుధ్‌రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరించారు. హైవే అధికారులు హామీ ఇచ్చిన విధంగానే నెల రోజుల్లో సిగ్నల్‌గడ్డ రోడ్డు సమస్య పరిష్కారమౌతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారులు చెప్పి గడువు లోపుగా సమస్య పరిష్కారం కాకపోతే ఈ విషయాన్ని తాను మరింత సీరియస్‌గా తీసుకొని సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఇంకెన్నాళ్లు...
# జడ్చర్ల ప్రజల కష్టాలు

**నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలోనే ఇంత నిర్లక్ష్యం ఎందుకు**

**సిగ్నల్ గడ్డ వద్ద రోడ్డు పనులు వేగవంతం చేయండి**

**జడ్చర్ల పురపాలక సంఘం కౌన్సిలర్ల వినతి**

**జడ్చర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** నిత్యం రద్దీగా ఉండే జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రం లోని సిగ్నల్‌గడ్డ వద్ద రోడ్డు పనులు నత్తనడక సాగుతున్నాయని జడ్చర్ల మున్సిపల్ కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్ఐసి ఆఫీస్ నుండి సిగ్నల్‌గడ్డ బిఆర్ డిగ్రీ కళాశాల వరకు జరుగుతున్న జాతీయ రహదారి పనుల విషయంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో సిఐ ఆదిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. జాతీయ రహదారి 167 పనులు చేపట్టడంలో సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సిగ్నల్‌గడ్డ వద్ద పాఠశాలలతో పాటు వ్యాపార సముదాయాలు, బస్టాప్ ఉండడం వల్ల నిత్యం రద్దీగా మారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న అలెక్సా కార్పోరేషన్ లిమిటెడ్ కంపెనీ వారిని పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్, నందకిశోర్‌గౌడ్, పుష్పలత, ఆలూరి శశికిరణ్, బుక్క మహేష్, చైతన్య, శ్యామ్, నాయకులు బి. కృష్ణారెడ్డి, టైగర్ నరసింహ, కొండల్ తదితరులు ఉన్నారు.



సిఐ ఆదిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న జడ్చర్ల మున్సిపల్ కౌన్సిలర్లు

# ఇక మండలంలోనే ప్రజావాణి..

**ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలని నిర్ణయం.. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ విజయేంద్రబోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించాలన్న ఉద్దేశంతో వచ్చే సోమవారం నుండి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్,మండల అధికారులతో మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడంలో భాగంగా మండల స్థాయిలోనే ఫిర్యాదులు పరిష్కరించడం వల్ల లబ్దిదారులకు వెంటనే ప్రయోజనం కలుగుతుందని, అందువల్ల మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని పటిష్టపరచనున్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లా స్థాయిలో మాదిరిగానే ప్రతి సోమవారం ఉదయం 10.30 గం.లకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని, కార్యక్రమానికి మండల స్థాయిలోని అధికారులందరూ, అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శులు సైతం హాజరు కావాలని ఆమె ఆదేశించారు. ప్రజావాణికి వచ్చే అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించే వాటిని అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానివి స్పష్టంగా ఫిర్యాదుదారుకు తెలియజేయాలని, లేదా జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే వాటిని జిల్లాస్థాయికి పంపించాలని తెలిపారు. ప్రజావాణి అనంతరం అదేరోజు సాయంత్రం సమ్మిళిత సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు సైతం మండలస్థాయి ప్రజావాణిపై దృష్టి సారించాలని, దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల పరిష్కారం నిమిత్తం మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యుల నుంచి వచ్చే దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించాలని, ఇప్పటివరకు స్వీకరించిన వాటిపై తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని చెప్పారు. ప్రతినెల గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య, పౌష్టికాహార దినోత్సవాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఈ కార్యక్రమానికి గ్రామ స్థాయి సిబ్బంది మొదలుకొని అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు వెళ్లి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పారిశుద్ధ్యాన్ని ఇంకా పెంపొందింపజేయాలని, గ్రామంలో నిరంతరం చేస్తున్నది,లేనిది పరిశీలించాలని, రెగ్యులర్‌గా ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ పెంచాలని, అలాగే బ్యాంకులో అనుసంధానంతో అమలు చేసే యూనిట్ల గ్రౌండింగ్ సైతంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పెంచాలని చెప్పారు. అనంతరం భూగర్భ జలాల వెలికితీత నియమాలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. సోమవారం ప్రజావాణికి 72 ఫిర్యాదులు వచ్చాయి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్డీఓ నవీన్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

## లారీ, బైక్ ఢీకొని
# తల్లీ కూతురు మృతి..

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం నగరాల గ్రామము శివారులోని పెబ్బేర్ నుండి నగరాలకు వస్తున్న కాంక్రీట్ లారీ నగర శివారులో వెళుతున్న బైకును ఢీ కొట్టడంతో తల్లి స్వామి, 26 సంవత్సరాలు కూతురు అశ్విత, 4 సంవత్సరాలు, అక్కడికి అక్కడే మృతి చెందారు, శ్రీరంగాపురం మండలం ఎస్సై వెంకటేష్ వివరాల ప్రకారంగా నగరాల గ్రామం నుంచి వనపర్తికి హాస్పిటల్ నిమిత్తం బైకు పై తండ్రి బొక్కలయ్య, భార్య స్వామి, కూతురు అశ్విత, కొడుకు బన్నీ నలుగురు కలిసి ఒకే బైకు పై ప్రయత్నిస్తుండగా పెబ్బేరు నుండి నగరాలకు వస్తున్నా కాంక్రీట్ లారీ ఢీకొని తల్లి, కూతురు మృతి చెందారు,తండ్రికి ఎడమ చేయి విరిగిపోగా, కోడుకు బన్నీకి స్వల్పంగా గాయాలయ్యాయి, గాయపడిన తండ్రి కోడుకుని వనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు.ఢీకొట్టిన కాంక్రీట్ బండి డ్రైవర్ పరారీలో ఉన్నాడు. బండి ఓనర్ కురుమయ్యపై కేసు నమోదు అయినట్ల వెల్లడించారు.



పమాదానికి గురైన బైక్ మృతిచెందిన స్వామి



మృతి చెందిన అశ్విత

# దసరా పండగకు రైతు భరోసా వేస్తాం..

**చేసిన అప్పులకు మిత్తీలు కడుతూ హామీలు అమలు చేస్తున్నాం ..**

**గత పాలకులు చేసిన అప్పు రూ.7 లక్షల కోట్లు**

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**కొత్తకోట సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** చేసిన అప్పులకు మిత్తిలు కడుతు హామీలు అమలుచేస్తున్నాం,దసరాపండగకు రైతు భరోసా పథకం కింద 10ఎకరాలలోపు రైతులకు రైతుభరోసా కల్పిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధూసూదన్‌రెడ్డి అన్నారు.సోమవారం కొత్తకోట,మదనాపురం మండలంలో ప్రభుత్వం నుండి అమలావుతున్న 500 వందలకే గ్యాస్ సిలిండర్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మధూసూదన్ రెడ్డి హాజరై మట్లాడారు. మహిళలు పడుతున్న ఇబ్బందిని గమనించి ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ మహిళా ఆడపడుచులకు మన పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి మాట ఇస్తే చేస్తాడని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేను ఎమ్మెల్యేగా పని చేయడం చాలా గర్వపడుతున్నానని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం 500 కే గ్యాస్ సిలిండర్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు 69 వేల కోట్లు అప్పు ఉంటే 2014నుంచి మొన్నటి వరకు గత పాలకులు చేసిన అప్పుఏడు లక్షల కోట్ల రూపాయలని ఎద్దైనా చేశారు. ఈ 7 లక్షల కోట్ల రూపాయలకు ప్రతినెల ఈ ప్రభుత్వము 5 వేల కోట్ల రూపాయల మిత్తిని కడుతూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతున్నామని అన్నారు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోరకు ఇప్పటివరకు 2700కోట్ల రూపాయలు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బీద కుటుంబానికి 200 యూనిట్ల కరెంటు కూడా ఉచితంగా ఇస్తున్న విషయం తెలిసిందే అని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూ, రుణమాఫీ రైతుల మిత్తిలకే సరిపోలేదని, అదే మన ముఖ్యమంత్రి ఏకకాలంలో 2లక్ష రూపాయల దాదాపు 18వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని చెప్పారు. అదేవిధంగా అక్టోబర్ 2 వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డు ఫ్యామిలీ కార్డులను అందుబాటులోకి తెస్తామని తెలిపారు. త్వరలో ఇద్దరు రాష్ట్ర మంత్రులు కొత్తకోటలో పర్యటించి శంకర సముద్రం బీమా ఫేస్ 1,ఫేస్ 2 సమస్యలను కానాయపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరించి శంకర సముద్రానికి నీళ్ల తెస్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రవీందర్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెసిని, వైస్ పర్సన్ జయమ్మ, కౌన్సిలర్లు పద్మ, రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు బిచుపల్లి,నాగన్న,పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను,వడ్డే కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు కృష్ణా రెడ్డి, బోయోజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, గొల్లబాబు, వెంకట్ నారాయణ,జగదీష్,వేమన్న, శరత్ రెడ్డి, టిసి నాగన్న ,చుక్క మహేష్, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి,చర్ల పల్లి శేఖర్ రెడ్డి, మిషేక్,సుభాష్, గోరకరయ్య, శ్రీకాంత్, శివ యాదవ్,సోషల్ మీడియా ప్రతినిధులు అమ్మపల్లి బాల కృష్ణ,నవీన్, బొందల ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదతరులు పాల్గొన్నారు.



కొత్తకోటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసుదన్ రెడ్డి

# భూత్పూర్ బీఎస్ఎన్ఎల్‌లో చోరీ..

**200 పేయిర్ ఆర్మ్‌డ్ కాపర్ కేబుల్ అపహరణ**

**భూత్పూర్,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సోమవారం తెల్లవారు జామున ఒకటిన్నర గంటల ప్రాంతంలో గుర్తు తెలయని దుండగులు 200 పెయిర్ ఆర్మ్‌డ్ కాపర్ కేబుల్ వైర్ అపహరించినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.బీఎస్ఎన్ఎల్ వాచ్‌మెన్ షాన్ పాష తెలిపిన వివరాల ప్రకారం ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ గేట్ దుమికి 200 పెయిల్ ఆర్మ్‌డ్ కాపర్ కేబుల్ వైరును కత్తిరించి ఎత్తుకెళ్లారు.చప్పుడు అవుతుండగా వెతికేందుకు ప్రయత్నించగా,దాదాపుగా 180 పెయిర్ ఆర్మ్‌డ్ కాపర్ కేబుల్ కత్తిరించుకుని,కేవలం 20మీ.వైర్ మాత్రమే మిగిలించి ఎత్తుకెళ్లారు. వాచ్‌మెన్ ఇచ్చిన సమాచారం మేరకు జూనియర్ టెలికాం ఆఫీసర్ కాత్రావత్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.



చోరీకి గురైన కాపర్ కేబుల్ వైర్

### పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి

## ఏకలవ్య కార్పోరేషన్ పదవి ఇవ్వాలి

**నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు**



మంత్రి సీతక్కను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**లింగాల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారికి ఏకలవ్య కార్పోరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు అన్నారు. సోమవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో ఉత్సాహంగా పని చేస్తారో వారికి ఏకలవ్య కార్పోరేషన్ ఛైర్మన్ పదవి బాధ్యతలు ఇచ్చి ఎరుకల కులస్థుల అభ్యున్నతికి కృషి చేయాలని మంత్రి సీతక్కను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుకు ముందుకొస్తున్న ప్రజలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మెంటపల్లి పురుషోత్తం రెడ్డి**



**పెబ్బేర్ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** పెబ్బేర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షులు కంచ ఆంజనేయులు ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటపల్లి పురషోతం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గౌని హేమారెడ్డి మాట్లాడుతూ ఇంటింటి సభ్యత్వం లో మహిళలు, యువకులు, హిందూ సంఘాలవారు స్వచ్ఛందంగాదేశం ధర్మం కోసం బిజెపి సభ్యత్వం తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా మోదీ చేసిన అయోధ్య 370 ఆర్టికల్ లాంటి పనులకు ఆకారితులు అవుతున్నాము అని చాలా సంతోషంగా సభ్యత్వం తీసుకుంటున్నాము అని ప్రజలు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ, సర్వేశ్వర్ గౌడ్, వేణు, శివ నారాయణ, అరుణ, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన తాహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు



ఎర్రవల్లి మండల ఇంచార్జి నూతన తాహసీల్దార్‌ను కలిసి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు

**ఇటిక్యాల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం ఎర్రవల్లి మండల ఇంచార్జి తహసీల్దారుగా నరేష్ బాధ్యతలు చేపట్టారు. అందులో భాగంగా సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ రుక్మా నందరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మద్దిలేటి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యాలయంలో నూతన తాహసిల్దార్ నరేష్‌ను కలిసి పూలమాలశాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు, వివిధ ధృవపత్రాలు అలాగే భూ సమస్యల కోసం వచ్చే ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని తాహసిల్దార్ ను మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల తిమ్మారెడ్డి, రాజు, భాస్కర్‌రెడ్డి, ఉమాపతి నాయుడు, వెంకటేశ్, శ్రీనివాసులు, మునిస్వామి, ఈదన్న నాయుడు, సత్యం నాయుడు, రాంరెడ్డి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ మండల కమిటి ఎన్నిక



మండల కమిటి ఎన్నికకు హాజరైన రైతులు

**బిజినేపల్లి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శివాలయం మండపంలో సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి గండ్ల చంద్రయ్య అధ్యక్షతన ఆ సంఘం మండల కమిటిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు. మండల కమిటి నూతన అధ్యక్షులుగా ఖానాపూర్‌కు చెందిన మండల మధుబాబు, కార్యదర్శిగా జనంపల్లి ప్రతాప్‌రెడ్డి, నంది వడ్డెమాన్, ఉపాధ్యక్షులుగా ఎద్దుల విష్ణువర్ధన్‌రెడ్డి, మహదేవ్‌పేట, మలిశెట్టి శరవంద ఖానాపూర్, సహ కార్యదర్శి మొగ్గకృష్ణయ్య, లట్టుపల్లి, గౌరవ సలహాదారు వంగ శంకర్‌గౌడ్, వడ్డెమాన్ కార్యవర్గ సభ్యులుగా మలిశెట్టి చంద్రయ్య, అల్లిపూర్, కంచెపు మల్లేష్, బోయపూర్ రాచూరి చంద్రయ్య, రాచూరి నరసింహ, శాయిన్‌పల్లి, పీరియా నాయక్, లట్టుపల్లి మెరుగు కరుణాకర్ సల్కర్‌పేట, పొలముని మార్కండేయ మహదేవునిపేట, మండడి యాదయ్య గంగారంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతులను సంఘటితం చేయాలని తీర్మాణించారు. ప్రకృతి విపత్తులతో రైతాంగం అనేక విధాలుగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భీమా కల్పించాలని కోరారు. రైతాంగాన్ని లాభదాయకంగా నడిపించేందుకు ఉద్యమానికి శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు.

## దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటీ ఏర్పాటు..



ఉత్సవ కమిటీకి ఎన్నికైన కమిటీ సభ్యులు

**భూత్పూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** మరో పది రోజుల్లో ఆరంభం కానున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల కోసం సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో గ్రామ పెద్దలు, పలు పార్టీల నాయకులు, సంఘాల కార్యకర్తలు కమిటీని ఏర్పాటు చేశారు. భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కమిటీ గౌరవాధ్యక్షుడిగా మున్సిపల్ ఛైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కమిటీ అధ్యక్షుడిగా లిక్కి విజయ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులుగా గొడుగు వెంకటరాజు, జైదు శ్రీనివాసులు, గడ్డం యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా గడ్డం ఎల్లప్ప, కోశాధికారిగా బి రమాకాంత్ రావు, సాంస్కృతిక కార్యదర్శులుగా బోరింగ్ నర్సింహులు, సత్తూర్ కృష్ణయ్యగౌడ్, చీపుర్ల సాయిలు, బజార్ పరుశురాం, సభ్యులుగా సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సదానంద్‌గౌడ్, వడ్ల బ్రహ్మయ్య, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, గడ్డం ప్రేమ్‌కుమార్, సత్తూర్ కరుణాకర్‌గౌడ్, మండి ఆటో వెంకటయ్య, కడప తిరుపతయ్య, మేతరి రాములు, చీపుర్ల భీంరాజ్, ఆశన్న, గడ్డం నర్సింహులు, నెల్లి రాధాకృష్ణ, కృష్ణయ్య, మురళి, వడ్ల బాలస్వామి ఎన్నికయ్యారు. దేవీ శరన్నవరాత్రులు వచ్చే నెల మూడో తేది నుంచి ఆరంభం కానున్నాయి.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్ కేసు నమోదు



అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని రేచింతల గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఒక శెట్టి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న అరుణ సమాచారం మేరకు సోమవారం రోజు పోలీసులు సిఐ శివకుమార్ నేతృత్వంలో దాడులు నిర్వహించి మూడు ట్రాక్టర్లు సీజ్ చేశారు అంతేకాకుండా ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని అల్లిపూర్బాగు నుంచి కూడా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మరో ట్రాక్టర్‌ను ఎస్సై నరేందర్ నేతృత్వంలో దాడులు చేసి చకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు అక్రమంగా ఇస్తున్న నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేయడమే కాకుండా రేచింతల గ్రామానికి చెందిన హరీష్ , నరేష్, మహేష్, ప్రవీణ్ తదితరులపై మైనింగ్ యాక్టర్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేందర్ విలేకరులకు తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్లు సీజ్ చేసినట్లుగా ఆయన వివరించారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను సంఘటితంగా ప్రతిఘటిద్దాం..




కార్మికుల వ్యతిరేక ప్రభుత్వ విధానాలను నిరసన తెలుపుతున్న సీఐటీయు నాయకులు

గద్వాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త: కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం సంఘటితంగా ప్రతిఘటించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ సంఘాల పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా ముందు బ్లాక్ డే పాటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 లో వేతనాలు కోడ్ ను 2020 లో ఐ ఆర్ కోడ్ ఒయస్ యెచ్ కోడ్ సామాజిక భద్రత కోడ్ యొత్తం నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిందనీ అన్నారు. అంతకముందు ఉన్న 29 చట్టాలను రద్దు చేసి వాటీ స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ స్వదేశీ పెట్టుబడే దారులకు కట్ట బెట్టిందని విమర్శించారు. చట్టాలు చేస్తున్న సందర్భంగా పార్లమెంట్లో కనీసం చర్చ కూడా జరపకుండా యాజామాన్యాలకు కొమ్ము కాస్తూ బిల్లులను ఆమోదించుకుందన్నారు. గత నెలుగు సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ రెండుసార్లు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు అనేక సమరశిల పోరాటాలు జరిగినప్పటికి ప్రభుత్వ నిరంకుశంగా వ్యవహరించి ముందుకెళ్తున్నదని విమర్శించారు. దేశభక్తి గురించి నీతులు వల్లించే బిజెపి పాలకులు స్వదేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే ఈ విధానాలను ఎందుకు అనుసరిస్తున్నారని ప్రశ్నించారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా కనీస వేతనాలు అమలు చేయకుండా అదనపు పనిభారాలను మోపుతూ ఉత్పత్తికి మూలమైన కార్మికులకు సంపాదన దక్కనీయకుండా చేస్తున్న నిరంకుశ విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలని ఉన్నారు కార్మిక వర్గానికి ఈ ద్రోహం చేసే ఈ నాలుగు లేబర్ కోడ్ లను దేశమంతా వ్యతిరేకించినప్పటికీ అనేక రాష్ట్రాలలో ఈ కోడ్ లకు సంబంధించిన రూల్స్ రూపొందించబడుతున్నాయని కొన్ని రాష్ట్రాలో అమలులోకి సైతం తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గ హక్కులను ఉరితాళ్ళు గా మారిన ఈ కార్మిక చట్టాల సవరణలను నిరసిస్తూ దేశంలో ఉన్న కార్మిక వర్గం సంఘటితంగా ప్రతిఘటిస్తేనే తమ హక్కులను సాధించుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ నాయకులు మజ్జిగ ఆంజనేయులు నరేష్ వెంకట రాజా ఎల్లప్ప బాలరాజు రామంజి కృష్ణ బాబన్న విరేష్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రసిద్ధి చెందిన తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి కుమారస్వామి, బంధం మనోహర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం తహసిల్దార్ ప్రమీలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం సుమారు 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన ఘనత పొట్టి శ్రీరాములు దేవిని వారు అన్నారు. ఆయన త్యాగాన్ని గుర్తుంచుకునేలా నాటి ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును పెట్టి ఆయనకు తగిన గౌరవం కల్పించిందని వారు గుర్తు చేశారు. ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవడం శోచనీయమన్నారు. పొట్టి శ్రీరాములు పేరు తొలగింపును మండల ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మూర్పు అంశాన్ని మరోసారి పునరాలోచించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిల్లకంటి రవి, కర్ణాకర్, దాచేపల్లి సాయి, కిషన్, దొంతు కుమారస్వామి పాల్గొన్నారు.

## పెన్షన్ కోసం రోడ్డెక్కిన బాధితులు సిపిఐ మద్దతు..



ఫించన్లు చెల్లించాలంటూ ఆత్మకూరులో రాస్తారోకో చేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా వృద్దులకు వితంతువులకు చెల్లించాల్సిన పించన్లు ఆలస్యం కావడానికి నిరసిస్తూ సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో లబ్దిదారులు రోడ్డెక్కారు. గడిచిన నాలుగు నెలలుగా సమయానికి పెన్షన్ అందించకపోవడం చేత తమ కుటుంబాలలో తమకు గౌరవం దక్కడం లేదని కనీసం తినడానికి కూడా తీవ్రెక్కట్లో గురవుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తు రాస్తారోకో పూనుకోవడంతో వెంటనే సిపిఐ నాయకులు బాధితులకు మద్దతుగా రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో పెన్షన్లు 4000 రూపాయలకు పెంచుతామంటూ ప్రగల్బాలు పలికినప్పటికీ ఆచరణలో మాత్రం గతంలో ఇవ్వాల్సిన పెన్షన్ కూడా చెల్లించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సకాలంలో పెన్షన్లు చెల్లించకపోవడంతో వృద్దులు వితంతువులు అర్ధాకళితో అలమటిస్తున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి నెల ఆరవ తేదీ లోపుగా పెన్షన్లు పంపిణీ చేయాలని లేని పక్షంలో మండలంలోని బాధితులందరిని తరలించి ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. పెన్షన్లు కోసం రాస్తారోకో చేయడంతో ఇక్కడి బస్సులు అక్కడే నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు గురయ్యారు. ఆత్మకూరు ఏఎస్ఐ బీచ్ పుల్లయ్య బాధ్యతలకు వద్దకు చేరుకుని ఎంపీడీవో తో చర్చించి రేపటిలోగా పెన్షన్లు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో బాధితులు శాంతించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కుతుబ్ మోష తదితరులు ఉన్నారు.

## ఎస్వీఎస్ మెడికల్ ఎగ్జిబిషన్ సందర్శించిన సైన్స్ విద్యార్థులు



ఎస్వీఎస్ ఎగ్జిబిషన్‌కు బయలుదేరిన ఎన్టీఆర్ కళాశాల విద్యార్థులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ ఏనుగొండ ఎస్వీఎస్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెడికల్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంటున్నది. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఎగ్జిబిషన్‌లో జిల్లాలోని పలు పాఠశాల విద్యార్థుల సందర్శించి మానవ శరీర భాగాలపై ప్రత్యక్ష అనుభూతిని పొందుతున్నారు. ఎస్వీఎస్ స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పిజి అటానమస్ కళాశాలలోని జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులు ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ అండ్ ఆసుపత్రి ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన మెడికల్ ఎగ్జిబిషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొ॥ వి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ విద్యార్థులు ముఖ్యంగా వైద్యరంగంలో ఆధునికంగా చోటు చేసుకుంటున్న అభివృద్ధిని, నూతన వైద్య విధానాలను వివిధ విభాగాలకు చెందిన మోడల్స్ ద్వారా విద్యార్థుల్లో నూతన విషయాల పట్ల ఆసక్తి పెరగడంతో వారి నైపుణ్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి డా. ఎం.ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు డా. శివప్రసాద్, ఎం. వెంకటరమణమూర్తి, అదిబాతాజ్, యూఎస్ సోనాలి, మల్లేష్ పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి:ఆర్ఎస్ రమేష్



అమరచింతలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిఐటి ఆధ్వర్యంలో నిరసన

**అమరచింత సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** దేశంలో వివిధ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి, ఆర్ఎస్. రమేశ్ డిమాండు చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికులకు కనీస వేతనాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్ చట్టాలను నిరసిస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో అమరచింత మండల కేంద్రంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆయన అన్నారు. అలాగే కార్మికులు 8 గంటల పనిదినాలు చేయాలని జీవోలు ఉన్న యజమానులు కార్మికులతో 12 గంటల పని చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు తీర్పు పై చిత్తశుద్ధి ఉంటే కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండు చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగే అనేక లేబర్ కోడ్ చట్టాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు ప్రభుత్వ సంస్థలను అప్పజెప్పడానికి ప్రయత్నిస్తుందని కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు అజయ్, సిఐటియు నాయకులు బుచ్చన్న, కే.వెంకటేశ్, ఆసిరెడ్డి, ప్రేమ్ కుమార్, సునీల్ , చిన్న కాకి, శ్రీను, టీవీ గోపి, రఘు, డి.కమలాకర్, అక్బర్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## తిరుమల లడ్డు పవిత్రతను కాపాడండి

### పెబ్బేరు హిందూ జాగృతి ఆధ్వర్యంలో ధర్నా



పెబ్బేర్ చౌరస్తాలో ధర్నా చేస్తున్నహిందూ జాగృతం సభ్యులు

**పెబ్బేరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో హిందూ జాగృతి ఆధ్వర్యంలో పవిత్రమైన లడ్డును అపకీర్తి చేస్తు జంతువు మాంసాలతో ఉన్న నూనెను వాడుతూ కల్తీ నెయ్యిని ఉపయోగిస్తూ ఏడుకొండలన అపవిత్రం చేస్తు తిరుమలని ఎన్ని విధాలుగా అపవిత్రం చేయాలో అన్నివిధాలుగా గత 5 ఏళ్ల పని చేసాడు. జగన్‌రెడ్డి... ఒక పక్క స్వామి వారిని భక్తులకు దూరం చేయలనే కుట్రలు నిరంతరం చేస్తునే, లడ్డూ నాణ్యతలో కానీ, అన్న ప్రసాదం నాణ్యత కానీ, ఒక కుట్ర ప్రకారం దిగజార్చాడు. ఇక సౌకర్యాలు సంగతి సరే సరి. ఇప్పుడు తిరుమలలో శ్రీవాణి ట్రస్టు దందాలు, అన్న ప్రసాదం తయారీ ముడిసరుకులో నాణ్యత లేని సరుకులు కొనడం, ఇంజనీరింగ్ పనుల్లో అవకతవకలు, ఇలా అన్ని విషయాల్లో జగన్ రెడ్డి చేసిన దారుణాలు విజిలెన్స్ బయటపెట్టింది. చివరకు ఎంత మహాపాపం చేసాడు. అంటే, అన్న ప్రసాదం , లడ్డూ నాణ్యత దారుణంగా పడిపోవడానికి ఇదే కారణంగా విజిలెన్స్ తన నివేదికలో పేర్కొంది. హిందువుల మనోభావాలను, తిరుమల పవిత్రతను, కాపాడాలని, అదే విధంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకూడా యాదద్రి వంటి దేవాలయాల్లో భక్తుల మనోభావలకు , పవిత్రతకు విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

### దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఇటిక్యాల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలిసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల బ్రహ్మోత్సవాలు వచ్చే నెల అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేది వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోమవారం ఏఐసిసి చత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను జోగులాంబ ఆలయ ఈవో పురందర్ కుమార్ ఆనంద్ శర్మ కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

### ఆత్మకూరుకు ఎంపీ డీకే అరుణమ్మ రాక

**ఆత్మకూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ మంగళవారం రోజు రానున్నట్లుగా ఆత్మకూరు మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంచార్జి ఎల్లన్న విలేకరులకు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా పార్లమెంటు సభ్యురాలు ఆత్మకూరు చేరుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమం విషయాలపై సూచనలు ఇవ్వడమే కాకుండా పట్టణంలోని ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. పార్లమెంటు సభ్యురాలు అరుణమ్మ రానున్న నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

### జోగులాంబ దేవి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆహ్వానం



**ఇటిక్యాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర దేవి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల అక్టోబర్ 3వ తేది నుండి 12వ తేది వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. అందులో భాగంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని వారి నివాసంలో ఆలయ ఈవో పురందర్ కుమార్, అర్చకులు ఆనందశర్మ కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానపత్రికను అందించారు.

### మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారిద్దాం



మొక్కలు నాటుతున్న సభ్యులు

**జడ్చర్ల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** బాదేపల్లి పట్టణంలో సోమవారం విద్యానగర్ కాలనీలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆలయం ప్రాంగణంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలునాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. అనంతరం పర్యావరణ హితం కోసం బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, గోపాల్‌గౌడ్ విద్యానగర్ కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

### ఎస్సి కళాశాల వసతిగృహం కోరకు వినతి



**కొత్తకోట సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణంలో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, అడ్డాకుల, వేరే గ్రామాల నుండి వచ్చి కొత్తకోటలో చదువుకోని వెళుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎస్సి కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని దేవరకద్ర శాసనసభ్యులు మధూసూదన్ రెడ్డి కి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయోజ్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు జెకే రాజు లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదనపురం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యాయులు ప్రశాంత్ జిల్లా కార్యదర్శులు పాపయ్య గారి కృష్ణారెడ్డి, కొమ్ము సుజ్ఞానం, సభాష్, శాంతిరాజ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ కలిసిన గద్వాల నాయకులు



**గద్వాల,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ఎఐసిసి నాయకురాలు, తెలంగాణ ఇంచార్జి దీపాదాస్ మున్షి, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ లను జోగులాంబ గద్వాల జిల్లా జడ్పి మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్యలు గాంధీ భవనం నందు కలిసి సన్మానం చేశారు. అదే విధంగా పట్టణ, మండలాల నాయ కులతో కలిసి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం ఇచ్చి కలిశారు. అనంతరం వారితో గద్వాల నియో జకవర్గ రాజకీయ పరిస్థితులపై అభివృద్ధి పట్ల సుదీర్ఘ చర్చలు జరిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అమరావాయి కృష్ణారెడ్డి, పులిపాటి వెంకటేశ్, డిటిడిసి నర్సింహులు, ఆనంద్ గౌడ్, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్, డిఆర్ శ్రీధర్, కుర్వ శ్రీనివాసులు, టిఎన్ఆర్ జగదీశ్, మోహన్ రావు, అచ్చన్‌గౌడ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

**ఉప్పునుంతల,సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ఈనెల 24వ తేదీ నుంచి 27 వరకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శంకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, రవిశేఖర్‌లు తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల హిందీ సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఈ నెల 26వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఆయా కాంప్లెక్స్‌లలో సమావేశాలను ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశానికి 50% ఎస్‌జిటి ఉపాధ్యాయులు, 27వ తేదీన మరో 50% ఎస్‌జీటీలు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కావాలని వారు కోరారు. సమావేశాలకు మండల పరిధిలోని ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులతో పాటు ఎస్జీటీ ఉపాధ్యాయులు సమావేశాలకు సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## రాష్ట్రస్తాయి చిత్రలేఖనంలో కొత్తకోట విద్యార్థులు ప్రతిభ



**కొత్తకోట సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని త్రిదండి చిన్న జీయర్ స్వామీ ఆశ్రమం ముచ్చింతలలో ప్రజా వికాస్ స్కూల్ ట్రెస్మా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటిల్లో కొత్తకోట పిపుల్స్ స్కూల్ విద్యార్థిని శ్రీజ పాల్గొని చక్కటి ప్రతిభ చాటి ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ ప్రతిభ చాటిన శ్రీజను చిన్న జీయర్ స్వామీజీ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు నగదు 4500 అందుకుంది. ఈ సందర్భంగా గ్రామ నాయకులు విద్యార్థిని కోటేశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, గుంత రమణ, సాయిల్‌గౌడ్, కృష్ణగౌడ్, మంద కన్నా, వెంకటన్న తదితరులు అభినందించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్23 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై సురేష్ గౌడ్ కథనం ప్రకారం మండల పరిధిలోని దొంతి కుంట తండాకు చెందిన తొడ వత్కోడియా నాయక్ 57 సంవత్సరములు ఈ నెల 19న తెలంగాణ మోడల్ పాఠశాలలో శానిటైజర్ గా పనిచేస్తూ విధులు నిర్వహించుకొని ఉదయం 11:30 నిమిషంలో ప్రాంతంలో తన ఎక్సెల్ మోటర్ ఇంటికి వెళుతుండగా మూలమలుపు వద్ద అదుపు తప్పి సీసీ రోడ్డు పై కింద పడగా తలకు తీవ్రమైన గాయం కావడంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహిస్తుండగా ఈ నెల 23న మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు కిషన్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అభిరమి రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యత్వం నమోదు




సభ్యత్వ నమోదు చేయిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** కోటకొండ గ్రామంలో సోమవారం అభిరామి రైతు ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ యాదగిరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ సెక్టర్ స్కీంలో భాగంగా నాబార్డు సంస్థ వారి సహకారంతో సుస్థిర వ్యవసాయ కేంద్రం వారి నిర్వహణలో కోటకొండ, అభంగాపూర్, తిరుమలాపూర్, బడగొండ గ్రామాల రైతులతో అబిరామి రైతు ఉత్పత్తిదారుల సంఘం కోటకొండ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సంఘంలో సభ్యత్వం పొందుటకు ఒక వ్యక్తి పది షేర్ల నుండి 20 షేర్ల వరకు కట్టి సభ్య త్వంపొందవచ్చని తెలిపారు.సభ్యత్వం పొందిన వారి వివరాలను నాబార్డు సంస్థ వారికి పంపిస్తే ఒక రైతు ఎంత అయితే షేర్ రూపాయలు కట్టి సభ్యత్వం పొందుతాడో సమానమైన రూపాయలు సంఘం అకౌంట్‌కు నాబార్డు సంస్థ జమ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు హాజి మలన్, నీలికాశన్న, కుమ్మరి తాయప్ప, నీలి వెంకటయ్య, దస్తప్ప, దామోదర్, రఫీ, అబ్దుల్ రెహమాన్, సుకూర్, మిట్టే కాశినాథ్, అభిరామి రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ వెంకటయ్య, అకౌంటెంట్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను అరెస్టు చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా హున్సగి తాలూకా కోడేకాల్ ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కర్రెప్ప, కళ్యాణ్ మాదిగ మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. గత వారం రోజుల కిందట మనపక్క రాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లాలో హున్సగి తాలూకా కొడేకల్ గ్రామంలో 15 సంవత్సరాల దళితమైనర్ బాలికపై అత్యాచారం చేసిందే కాకుండా ఆ గ్రామంలో ఉన్న దళితులను ఆ గ్రామంనుంచి బహిష్కరించడం జరిగింది. అదేవిధంగా దళిత బాలికను అత్యాచారం చేసిననిందితులను అరెస్టు చేయకుండా అక్కడ ఉన్న అధికారులు,పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నారు. వెంటనే పోలీసులు స్పందించి నిందితునికి తగిన శిక్ష విధించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షులు కర్రెప్ప, కళ్యాణ్ మాదిగ,ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు జి. హనుమంతు మాదిగ, ఎస్సీ ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య, ఎస్సీ ఉపకులాల నారాయణపేట జిల్లా అధ్యక్షులు చల్ల వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మక్తల్ మండల అధ్యక్షుడు భీమేష్ మాదిగ, బేడబుడగ జంగం టౌన్ అధ్యక్షులు సిరిగిరి వెంకటేష్ సల్ల రాజు, సిరిగిరితాయప్ప పాల్గొన్నారు.

## ఉద్యమంలా సభ్యత్వ నమోదు చేపట్టాలి



సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**మక్తల్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య అన్నారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 163,175వ పోలింగ్ బూత్‌లతో పాటు మండలంలోని టేకులపల్లిలో సోమవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీని యువత ఆదర్శంగాతీసుకుని ఈ దేశం కోసం పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇంఛార్జి బంగ్లాలక్ష్మి కాంత్‌రెడ్డి, అర్బన్ మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, బిజెపినియోజకవర్గం కన్వీనర్ కర్నిస్వామి, రూరల్ మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్ నాయకులు కల్లూరి నాగప్ప, మల్లికార్జున్, జి.ప్రసన్న బలరాంరెడ్డి, అఖిల రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్, నరెందర్, కుర్వ లింగం, పికె నర్సింహ, మహేష్‌సాగర్, రామ్ మాధవ్, నాగరాజుగౌడ్, పాలరఘు, హన్మంతు, విద్యాసాగర్, చందాపూర్ కొండయ్య, చెన్నప్ప పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్‌రెడ్డి భార్య స్వర్గస్తులైన విషయం తెలుసుకుని ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి సోమవారం దామరగిద్ద గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి అనసూయ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాల్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్నిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు

■అదుపు తప్పితే అంతే సంగతులు

■గ్రామ శివారులో ఏర్పడ్డ గండి



ఉప్పునుంతల నుంచి సదగోడు మార్గంలో దెబ్బతిన్న బిటిరోడ్డు

**ఉప్పునుంతల,సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలకు బిటి రోడ్లు దెబ్బతిన్నాయి. దీంతో ఈ రోడ్లపై ప్రయాణం ప్రమాదరకంగా మారిందని వాహన చోదకులు వాపోతున్నారు. మండల కేంద్రం నుంచి సదగోడు మార్గంలో బిసి కాలనీ సమీపంలో ఆర్అండ్‌బి రోడ్డు దెబ్బతిని గండిపడింది. అదే విధంగా మండల పరిధిలోని సదగోడు మొల్గర గ్రామాల మధ్య ఆర్అండ్‌బి రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. నిత్యం అచ్చంపేట,కల్వకుర్తి ఆర్టీసి బస్సులతో పాటు ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు నిరంతరం రద్దీగా ఉండే ఈ రోడ్లు పాడైపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో రోడ్డు సైడ్ కనిపించక అదుపు తప్పితే అంతే సంగతులు.ఈ ప్రాంతంలో ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి శాఖ అధికారులు స్పందించి దెబ్బతిన్న ప్రాంతాలను మరమ్మతులు వెంటనే జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఉప్పునుంతల నుంచి రాజనగరంవెళ్లే మార్గంలో రోడ్లు దెబ్బతిన్నాయి. కంకర తేలి పాదచారులు నడవలేని పరిస్థితి ఏర్పడింది. తక్షణమే సంబంధితశాఖ అధికారులుస్పందించి దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని ఆయాగ్రామాల ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు.

## ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించదు

### దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్23 ప్రబాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలిని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. సోమవారం నాడు మొత్తం 87 ఫిర్యాదులు వచ్చాయి, అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడటం పై నిర్లక్ష్యం వహించారాదని,ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదు దారునికి సమాచారం ఇవ్వాలని సూచించారు. మహాత్మగాంధీ కలలు కన్న పరిశుభ్రమైన భారతావని నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి అదనపు కలెక్టర్ సించిత్ గంగ్వాం.. మహాత్మ గాంధీ పోరాటం చేసి భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్దెంచేలా కృషి చేశారని భారత దేశం స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉండాలని కోరుకున్నారని అన్నారు. గాంధీ కలలు కన్న స్వచ్ఛమైన భారత దేశాన్ని నిర్మించెందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వరకు దేశమంతటా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ, సెల్ఫిస్టాండ్ ప్రారంభోత్సవం చేశారు. అదనపు కలెక్టర్ తొలి సంతకం ,చేసి స్వచ్ఛత హి సేవాలో సెల్ఫీ ఫోటో దిగారు. అనంతరం అధికారులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు వారంలో రెండు గంటలు చొప్పున సంవత్సరానికి 100 గంటలు పరిసరాల పరిశుభ్రతకు కేటాయించి తన పరిసరాలను.తాద్వారా దేశాన్ని పరిశుభ్రంగా ఉంచటంలో తనవంతు కృషిచేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి గౌరవపరమైనది

### - లయన్స్ మాజీ గవర్నర్ రాధకృష్ణ



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి యొక్క ఉజ్వల భవిష్యత్తుకు పునాది ఉపాధ్యాయుడేనని లయన్స్ మాజీ గవర్నర్ రాధకృష్ణ అన్నారు. ఆదివారం రాత్రి క్లబ్ అధ్యక్షులు దొడ్ల రాధారెడ్డి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ పట్టణంలోని హిమాలయ హోటల్ నందు నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని క్లబ్‌లో సభ్యులుగా ఉన్న ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ గవర్నర్ రాధకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువు నేర్పడంతో పాటు విద్యార్థి యొక్క ఇష్టం, సామర్థ్యం గురించి తాను ఏ రంగంలో రాణించ గలడో సూచించడం ఒక్క ఉపాధ్యాయుడికే సాధ్యమన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోలయన్స్‌క్లబ్ ప్రారంభించినప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలకు క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, క్లబ్ అభివృద్ధికి ఉపాధ్యాయ సభ్యులు కూడా చక్కనిసహకారం అందించారని ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌లో సభ్యులైన ఉపాధ్యాయులు దర్శి రాజయ్య, వాస రాఘవేందర్, లగిశెట్టి కోదండరాములు, రాచూరి వెంకటరాజు, పోల శ్రీనివాసులు, దొంతు శంకర్, ప్రేమ్ కుమార్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి, జోన్ చైర్మన్ శివ, శ్రీనివాస్‌లను సన్మానించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట, జడ్చర్ల క్లబ్‌ల యొక్క అధ్యక్ష కార్యదర్శులుతెప్ప శ్రీను,వాస లక్ష్మి,నాగరాణి, హకీమ్,విశ్వప్రసాద్,దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, దొడ్ల రాజవర్ధన్‌రెడ్డి, లక్ష్మి నరసింహగౌడ్, రామకృష్ణారెడ్డి, అమరేందర్‌రెడ్డి, దొడ్ల ఇందుమతి, సురేష్‌కుమార్, శైలజ, లక్ష్మి, స్వరూప, సృజన తదితరులు ఉన్నారు.

## లైంగిక వేధింపులపై మౌనం వీడండి

### పోలీస్ సహాయం పొందండి : డిఎస్పీ సత్యనారాయణ



**అయిజ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** బాలికల మంచి భవిష్యత్తుకు వెలుడులు అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని , ఏలాంటి వేదింపులకు నిరాదరణకు గురైన బాధిత బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేదింపుల నుండి బయట పడాలని డి. ఎస్పి కె. సత్యనారాయణ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు బాలికల పై ఏలాంటి లైంగిక వేదింపులు జరిగిందుకు పై నమోదు అయ్యే పోక్సో కేసులు, వాటి శిక్షలు, తద్వారా భవిష్యత్తు లో వచ్చే జాబ్స్ కోల్పోవడం, స్మార్ట్ ఫోన్ దుర్వినియోగం, చదువు ప్రాముఖ్యత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి బాలికలకు లైంగిక వేదింపులపట్ల చైతన్యం చేయుటకు స్థానిక ఎస్సై విజయ భాస్కర్ ఆధ్వర్యంలో పట్టణంలోని హరి హర జూనియర్ కళాశాల లో నిర్వహించిన పిల్లల పై జరిగే లైంగిక నేరాలపై అవగాహన సదస్సుకు డి.ఎస్పీ ముఖ్యమ అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తుకు వెలుగులు అందించాల్సిన బాధ్యతా ప్రతి ఒక్కరి పై ఉన్నదని అన్నారు. బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని, శ్రద్ధ తో ప్రణాళిక ప్రకారం చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. బాలికల పై జరిగే లైంగిక వేదింపులకు కొత్త చట్టాల ప్రకారం శిక్షలు కఠినంగా ఉన్నాయని ఈలాంటి కేసులలో ఉండే నిందితులు జైలు శిక్షలు అనుభవించడం తో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ లేదా ప్రైవేట్ జాబ్ లకు అర్హతలు కోల్పోతారని, అలాగే పెళ్లి సంబంధాల సమయంలో సమాజంలో వారి చెడు అభిప్రాయం ఉంటుందని అన్నారు. తల్లి తండ్రులు కూడా తమ పిల్లల పై నిఘా పెట్టాలని, వారి ప్రవర్తన లో వచ్చే మార్పులను గమనించాలని, రోజు వారిగా కళాశాలకు లేదా పాఠశాలకు వెళ్లున్నప్పుడు ఎవరితో స్నేహం చేస్తున్నారు. ఏలాంటి చెడు అలవాట్లకు అలవాటు అవుతున్నారు. అనే విషయాలు గమనించాలని, తల్లి దండ్రులు పిల్లలతో రోజు మాట్లాడుతూ వారి సమస్యలనూ ఎప్పటికప్పుడు తెలుసుకోవడం వల్ల బాలికలు తమ సమస్యలనూ స్వేచ్ఛగా చెప్పేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థులకు అవసరం మేరకు మొబైల్స్ వాడాలని దుర్వినియోగం చేయొతని,చెడు వ్యసనాలకు అలవాటుఅయివిద్యార్థులు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని సూచించారు. బాలికలు లేదా మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే సంబంధిత పోలీస్ లేదా షిటీం నం 8712670312 లేదా డయల్ 100కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడకు చేరుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా



హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నాలో మాట్లాడుతున్న నాయకులు

**అమరచింత సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదం తయారీలో జంతువుల కలేబేరాలతో తయారుచేసిన అవినితిపరులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని హిందూ ఐక్యవేదిక నాయకులు మేరువ రాజు, క్యామ భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని బస్టాండు గాంధీ విగ్రహం దగ్గర అమరచింత హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వ హాయంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జంతువుల కళేబరాలతో కల్తీ నూనెలతో లడ్డు ప్రసాదాలను తయారుచేయం తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేయడమేనని వెంటనే అధికారులు దోషులను పట్టుకొని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వైసీపీ ప్రభుత్వం అన్యమతస్తులను దేవాలయంలో ఉద్యోగాలు కల్పించడం వల్ల తిరుమలలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని వెంటనే తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యత మతస్తులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తిరుమల తిరుపతిలో నాణ్యమైన లడ్డు ప్రసాదాన్ని భోజనాన్ని భక్తులకు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మరాఠీ అశోక్ కుమార్,మంగలి నర్సింలు,ముష్టి విజయ్ ,నరాల సిద్దు, మాకం నర్సింలు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు పరిశీలించిన ఎస్పీ



**నారాయణపేట టౌన్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 9 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ఫిర్యాదుదారులతో ఎస్పి మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలోపరిశీలించి వేగంగా స్పందించిబాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి తెలిపారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి : జిల్లా ఎస్పీ



ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ శ్రీనివాస్ రావు

**గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 అర్జీలను జిల్లా ఎస్పి టి.శ్రీనివాస రావు పరిశీలించారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పి నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులలో అక్రమంగా ఇంటిని కూల్చివేయడం గురించి 01, ప్లాట్ కబ్జాకు సంబంధించి 01,ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వడం లేదని 01, భర్త వేదింపులకు సంబంధించి 01, కుటుంబ తగాదాలకు సంబంధించి 02, ఇతర అంశాలకు సంబంధించి 03 ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అడిషనల్ ఎస్పీ



ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజావత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడమైంది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 20 ఫిర్యాదు దారుల నుండి ఆర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్సై , సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని ,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిక్ఛయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ తెలియజేశారు.ప్రజా సమస్యలుపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. భార్యాభర్తల ఫిర్యాదులు 03, పరస్పరం గొడవలు 03, భూ తగాదాలు 14 దరఖాస్తులను స్వీకరించారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

**ఇటిక్యాల సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మండల పరిధిలో పనిచేస్తున్న 29 గ్రామపంచాయితీల పంచాయితీ కార్యదర్శుల మండల కమిటీ కార్యవర్గాన్ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పంచాయితీ కార్యదర్శులు సంఘం అధ్యక్షునిగా ఇటిక్యాల రమేష్, ప్రధాన కార్యదర్శిగా షేక్‌పల్లి రాఘవేంద్ర, ఉపాధ్యక్షులుగా బీచుపల్లి అరుణ, కోశాధికారిగా ధర్మవరం నాగరాజు, లను జిల్లా నాయకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. మండల పంచాయితీ కార్యదర్శులు కార్యవర్గ ఏర్పాటుకు జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఖాజమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్ నరసింహులు , మస్తాన్, హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాలలో పంచాయితీలలో చేపట్టే పనులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని తమ సొంత ఖర్చులు చేస్తున్నామని గ్రామ పంచాయితీలకు నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ఎంపీడీవో మహమ్మద్ హాజార్ మొహియుద్దీన్ కు పంచాయితీ కార్యదర్శులు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు శివన్న, విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్లు సమయపాలన పాటించి రేషన్ బియ్యం పంపిణీ చేయాలి : తహసీల్దార్

**లింగాల, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన పేదలకు అందించే రేషన్‌బియ్యం పంపిణీలో డీలర్లు సమయ పాలన పాటించాలని తహసిల్దార్‌గా పాండు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పాండు మాట్లాడుతూ నిరుపేద ప్రజల ఆకలి తీర్చేందుకు చౌకధరల దుకాణాల ద్వారా రేషన్‌బియ్యం అందిస్తుందని ఉదయం, సాయంత్రం వేళల్లో లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేయాలని కోరారు. దుకాణాల్లో రేషన్ డీలర్ పేరు, మొబైల్ నంబర్, స్టాక్ నిల్వలు, పంపిణీ వివరాలతో బోర్డులు నిర్వహించాలని, చౌకధరల దుకాణం చిరునామా తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా బియ్యాన్ని పంపిణీ చేయాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ పట్టాభి, ఆర్ఐ అనిల్, సీనియర్ అసిస్టెంట్ తిరుపతమ్మ, రేషన్ డీలర్లు తిరుపతయ్య, రఘురాములు, శంకర్‌నాయక్, శేఖర్, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద గురించి ప్రజావాణిలో ఫిర్యాదు

**కొత్తకోట సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** మదనాపురం మండల దుప్పల్లి గ్రామంలో కోతుల బెడదా ఉండడంతో గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి కోతుల బెడదా నుండి గ్రామాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. నేరుగా ఇండ్లకు వచ్చి ఆహారపదార్థాలు ఎత్తుకెళ్తున్నాయని అలాగే చిన్నపిల్లలపై కూడా దాడులు చేస్తున్నాయని అదనపు కలెక్టర్ కు వివరించారు. మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ యం పిపి మహదేవన్ గౌడ్, మాజీ సర్పంచ్ ఖాజమైనద్దీన్, గొల్లమన్నెం, చుక్కపెద్దమసాన్న, గోపాల్, ఖాజరాం, చిర్లనాని తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమరచింతకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి రాక

**అమరచింత సెప్టెంబర్23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న మహాలక్ష్మి పథకం 500 కే సిలిండర్ మంజురైనా లబ్ధిదారులకు అందజేయడానికి మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం అమరచింత మండలంలోని నాగల్ కడుమూర్ గ్రామంలో ఉదయం 11 గంటలకు హాజరవుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే అమరచింత మున్సిపల్ కేంద్రంలోని 12 గంటల 30 నిమిషాలకు మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేస్తారని ఈ కార్యక్రమానికి మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటిశ్రీహరితో పాటుపీసీసీ రాష్ట్రఅధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ హాజరవుతున్నారని ఈ కార్యక్రమానికి మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరుకావాలని వారు కోరారు.

## నక్ష బాటను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి

**వెల్దండ, సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** మండలంలోని బర్కత్‌పల్లి గ్రామానికి చెందిన వైద్యులు తమ గ్రామంలోని నక్షబాట, అంతర్గత రోడ్లను ఆక్రమించారని తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు సోమవారం రైతులు, గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన గోళి శ్రీనివాస్‌రెడ్డి, గోళి రాఘవేందర్‌రెడ్డిలు 70 ఎకరాల వ్యవసాయ పొలాలకు సంబంధించిన నక్ష బాటను ఆక్రమించుకొని కందకాలు తవ్వడంతో మా పొలాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని, చుట్టు తిరిగి వెళ్లాలంటే 2 కిలోమీటర్ల దూరం పెరుగుతుందన్నారు. గ్రామ నివాసాల కోసం తమ పొలాలను అందిస్తే ప్రభుత్వం పట్టాలిస్తే మేము ఇండ్లు నిర్మించుకున్నామని, ప్రస్తుతం గ్రామంలోని అంతర్గత రోడ్లను కూడా మూసివేయడం సబబు కాదని వాపోయారు. వినతిపత్రం అందించిన వారిలో బాల్‌చెన్నయ్య, యాదయ్య, చిన్న అంజయ్య, అర్జున్, ప్రేమలత, చిన్న అర్జున్, యాదమ్మ, రామస్వామి, శివశంకర్, పర్వతాలు, నర్సింహ్మాతో పాటు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ వెంకటేష్‌కు కేటాయించాలి

**వెల్దండ, సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన చారకొండ వెంకటేష్‌కు ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ పదవిని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలే రాజు సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కోసం పోరాడే వ్యక్తికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసమే వెంకటేష్ పనిచేస్తున్నారని, అలాంటి వ్యక్తులను గుర్తించి ప్రభుత్వంలో చోటు కల్పిస్తే పార్టీ పటిష్ట కోసం మరింత కష్టపడి పనిచేస్తారని ఆయన తెలిపారు.

## వనపర్తి ఆర్టీసీ డీపో పెట్రోల్ బంకు ఎదుట సిఐటియు, ఏఐటియుసి ధర్నా

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు వనపర్తి పట్టణంలో ఆర్టీసీ డిపో పెట్రోల్ బంకు ముందు సిఐటియు ఏఐటియుసి ఆధ్వర్యంలో దేశవ్యాప్త బ్లాక్ డే పిలుపును జయప్రదం చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 23న బ్లాక్ డే నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా జరిగిన ఈ బ్లాక్ డే కార్యక్రమంలో నాలుగు లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక స్వదేశీ, విదేశీ గుత్త కంపెనీలకు అనుకూలమైన ధనవంతులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడులను తేవడం జరిగింది. దీన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అనేక సమ్మెలు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వానికి పట్టడం లేదు. ఇది కార్మిక వ్యతిరేక చర్య కాబట్టి ఇప్పటికే నాలుగు లేబర్ కోడులు బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలులోకి వచ్చాయి. కొన్ని రాష్ట్రాలు రూల్స్ కూడా రూపొందించి అమలు చేస్తున్నాయి. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం సంఘం పెట్టుకునే హక్కు 1926 లో సాధించుకున్నామని అట్టి హక్కును రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. సమ్మె చేసే హక్కు అనేక పోరాటాల ఫలితంగా 15 రోజుల ముందు సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెలోకి పోయి హక్కు సాధించుకున్నామని నేడు ఈ చట్టాల వల్ల 60 రోజుల్లో సమస్య పరిష్కరించుకోవాలని లేనిచో సమ్మె చట్ట విరుద్ధం అవుతుందని లేబర్ కోడ్ చెప్తుందన్నాయి. కనీస వేతనాలు చట్టాన్ని రద్దుచేసి రోజు వేతనం 178 రూపాయలు ఉంటే సాధారణ కార్మికులకు సరిపోతుందని మోడీ ప్రభుత్వం నిర్ణయించిందని, ధరలు పెంచి వేతనాలు తగ్గించి కార్మికులను కట్టు బానిసలు చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా నాయకులు గోపాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగాపోరాడాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీసభ్యులు నందిమల్ల రాములు నాయకులు మద్దిలేటి సూరి, గోవిందు, నాగన్న, దొరస్వామి, అడివన్న, వీరయ్య ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సంకేత భాషల దినోత్సవం

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా వైద్య. ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ బధిరుల దినోత్సవం అవగాహన శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్, జిల్లాలోని అందరూ ఏఎన్ఎంల ఉద్దేశించి, ప్రపంచంలో దాదాపు 90% మంది వినికిడి లోపంతో బాధపడుతున్నారు. వీరిలో 51.2% మంది 60 ఏళ్ల వయస్సులో ఉన్నారు. అందువల్ల ఆకుటుంబాలకు సైన్ లెర్నింగ్ మద్దతును అందించడానికి సేవలు తప్పనిసరిగా అందించడానికి సిద్ధంగా ఉండాలి, తద్వారా వారు తమ జాతీయ భాషలను నేర్చుకోగలరు, బధిరుల వారోత్సవం ని పాటించేందుకు జిల్లాలో వివిధ కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలి అలాగే అన్ని పాఠశాల యందు, కళాశాలల యందు ఈ కార్యక్రమం గురించి అవగాహన కలిగించి వినికిడి లోపం ఉన్న వారిని చించి రికార్డు చేసుకుని ఉండాలి. సాధ్యమైనంతవరకు బ్లూటూత్ ఇయర్ ప్లగ్ హెడ్ ఫోన్ల వాల్యూమ్ 50 డేసిబల్స్ కు మించని వాటిని వినియోగించాలి, పిల్లలు ఆన్లైన్ గేమ్స్ ఆడకుండా నిరోధించాలి, సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలి, ఈ వెంట్ల యందు ధ్వనిస్థాయి 100 డిసిబిల్స్ కు మించకుండా చూసుకోవాలి వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించిన వెంటనే నిపుణుల దగ్గరికి రెఫర్ చేసి వారి సమస్యను పరిష్కరించాలి. సోమవారం నుండి 29 వ తారీకు వరకు నిర్వహించిన కార్యక్రమాలను ఆయుష్మాన్ భారత్ పోర్టల్ లో నమోదు చేయాలి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఝాన్సీ, మంజుల జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్ కొండా మహేశ్వర చారి, నర్సింగరావు జిల్లా డాటా మేనేజర్ వెంకట కృష్ణారెడ్డి జిల్లా వైద్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్వేతా విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో టార్గెట్ బాల్ క్రీడా రంగంలో ప్రతిభ కనబరచిన విద్యార్థినిలు సుమిత్ర, దారేశ్వరి, అశ్విత, నాగలక్ష్మి బాలుర విభాగంలో రామ్‌చరణ్, శివయ్య తదితర విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సుహార, చైర్మన్ నరేందర్‌జి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో ముందుకు వెళ్లాలని వారు సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. పాఠశాలలో క్రీడలకు, విద్యా రంగానికి సమ ప్రాధాన్యత ఉంటుందన్నారు. టార్గెట్ బాల్‌క్రీడా రంగానికి ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో పీఈటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేరు మార్పు అంశాన్ని ప్రభుత్వం పునరాలోచన చేయాలి

- తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి:నాగర్‌కర్నూల్ ఆర్యవైశ్య మహాసభ నాయకులు
- నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్23 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేయడంతో పాటు దేశ స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషించి తెలుగు భాషాభిమానుల అభిమానం చురగొన్న దివంగత పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వ విద్యాలయం నుంచి తొలగించడం బాధకరమని, ఇట్టి విషయాన్ని ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీకి శ్రీరాములు పేరును కొనసాగించాలని నాగర్‌కర్నూల్ ఆర్యవైశ్య మహాసభ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆదేశాల మేరకు సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణల చేతుల మీదుగా కలెక్టర్ బదావత్ సంతోష్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు పేరును తొలగించకుండా చూడాలన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును మరో వ్యవస్థకు పెడితే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల అభిమానం స్వతంత్ర సమరయోధుల మన్ననలు అందుకున్న గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రభుత్వం ఆర్యవైశ్యుల కోరికను మన్నించి యధాథతంగా కొనసాగించాలని మిడిదొడ్డి శ్యాంసుందర్, బచ్చు రామకృష్ణలు కోరారు. అంతకు ముందు నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయానికి ఆర్యవైశ్యులు ర్యాలీగా తరలివచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు చంద్రకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, బిళ్లకంటి రవికుమార్, నాయకులు హరిబాబు, కొండూర్



కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న నాయకులు

గోవర్ధన్, రాధాకృష్ణ, గంధం ప్రసాద్, మిడిదొడ్డి శేఖర్, ఆకుతోట మధుమోహన్, దీవి నారాయణ, నారాయణ, మల్లేష్, వెంకటేశ్వర్లు, కిషన్, ఆంజనేయులు, సురేష్, రమణ, చిదంబరం, పరమేష్, ఆంజనేయులు, కొండూర్ కృష్ణయ్య, కిశోర్, శ్యాంసుందర్, రమేష్, ప్రమోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తిలో డీటీకి వినతి:** తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును మారుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదని కల్వకుర్తి పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలుగు విశ్వ విద్యాలయానికి పేరు మార్చవద్దని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో పాటు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు డీటీకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ స్వతంత్ర్య పోరాటంతో పాటు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తెలుగు ప్రజల స్వేచ్ఛ కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అట్టి శ్రీరాములు పేరును యదాథతంగా కొనసాగించాలని, పేరు మార్పు విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి పునరాలోచించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండూర్ గోవర్ధన్, పట్టణాధ్యక్షులు శివ్వ జగదీశ్వర్, కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాస్, వెల్దండ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, మండల కోశాధికారి దాచేపల్లి మనోహర్, వాస శేఖర్, కొండూర్ కృష్ణయ్య, గుబ్బ కిషన్, చిదిరే శ్రీనివాఆస్, నరసింహుడు, చంద్రయ్య, శ్రీనివాస్, శేఖర్, అరవింద్, వేణు తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# పెండింగ్ జీతాల కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**గద్వాల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** కాంట్రక్టర్లు కార్మికులకు గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత కల్పించకుండా వెట్టి చాకిరి చేయించుకోవడం దుర్మార్గం అని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మిషన్ భగీరథ ఐహెచ్చి కంపెనీ క్రింద పనిచేస్తున్న కార్మికులు గత 7 నెలల నుండి పెండింగ్‌లో ఉన్న తమ జీతాలను వెంటనే చెల్లించాలని ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండు చేస్తు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ యొక్క ధర్నాకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులు సమస్యలు కొకొల్లలుగా ఉన్న కాంట్రాక్టర్లు అధికారులు పట్టించుకోవడం లేదని, గత పాలకులు వీరిని గుమస్తాలుగా చూసారని నేటి ప్రభుత్వం అయినజీతాలు పెంచి సక్రమంగా ఉద్యోగులకు భద్రత, గుర్తింపు, ఈఎస్ఐ సౌకర్యాలు బోనస్ కల్పించి న్యాయం చేయాలని కోరారు. 7నెలల నుండి జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు ఎట్లా గడుస్తాయన్నారు. ఎవరైనా జీతాలు హక్కులు అడిగితే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా అధికా



కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

రులు పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రాక్టర్ బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. బోనస్‌లు లేని కార్మికులు మిషన్ భగీరథ కార్మికులు మాత్రమే అన్నారు. కార్మికులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వెంటనే ప్రభుత్వంతోమాట్లాడి 7నెలల పెండింగ్ జీతాలు వేయించాలని కోరారు. కార్మికులు మా సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ధర్నా అనంతరం కలెక్టర్ లేకపోవడంతో ఆఫీస్ ఏఓ బద్రప్పకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మిషన్‌భగీరథ కార్మికులు రంగన్న కిరణ్, బీమేష్, నరసింహులు, వెంకట్, పవన్, కళ్యాణ్, హనుమంత్, వీరేశ్, రాము తదితరులతో పాటు 70 మంది కార్మికులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు కల్తీపై నిరసన

**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు, కల్తీ నెయ్యి పదార్థాలు కలుపడాన్ని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఒక గంట పాటు నిరసన కార్యక్రమం, వెంకటేశ్వర్లు స్వామి భక్తి గీతాలు ఆలపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి అపవిత్ర సంఘటనకు సంబంధించిన బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీటీకి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో హిందు ఐక్య వేదిక సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్23 ప్రభాతవార్త:** బాధిత కుటుంబాలకు ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ అన్ని వేళలా అండగా నిలుస్తోందని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన చినవర్తి ఎరుకలి ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినది. మృతురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలిసి చలించి పోయిన మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని సమకూర్చడంతో సోమవారం ఉప్పల ట్రస్ట్ సభ్యులు దారమోని గణేష్ మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు సాయిబాబా, శ్రీను, చిన్న సాయిలు, ఎల్లయ్య, మురళి తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్‌కు వినతి

**వెల్దండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న మూత్రశాలలను అందుబాటులోకి తీసుకొని రావాలని బీఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ అధ్యక్షులు జంగిలి యాదగిరి అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు జంగిలి యాదగిరి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూత్రశాలలు అందుబాటులో లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వినియోగంలోకి తీసుకొచ్చి ఇబ్బందులను తొలగించాలని తహసీల్దార్‌ను కోరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** మండల శివస్వాముల గురుస్వామి గౌరవ అధ్యక్షులు శివకుమార్ స్వామి మాతృమూర్తి సోమవారం మండలంలోని కనాయపల్లి గ్రామంలో అనారోగ్యం కారణంగామరణించారు. ఆమె మరణ వార్త విన్న శివస్వాములంతా కనాయపల్లి గ్రామానికి చేరుకుని సంతాపం ప్రకటిస్తూ అంత్యక్రియల కోసం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## ప్రధాన కార్యదర్శి అజయ్‌కు సన్మానం

**కృష్ణ, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** కృష్ణ మండలంలో హిందూపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్ కృష్ణ మండల ప్రధాన కార్యదర్శిగా అజయ్ ఎన్నుకోబడిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానం చేశారు. అజయ్ మాట్లాడుతూ మండల స్థాయిలో జిల్లా స్థాయిలో గల ఉపాధ్యాయుల సమస్యలను నూతన కృష్ణ మండల పిఆర్‌టియు టిఎస్ కార్యవర్గ సభ్యులు అందరు కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి. జ్యోతి, హనుమదాసు, ఉమేష్, ప్రశాంతి, తిమ్మప్ప, అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు వెంకటేష్, శివరాజ్, కుమారి, కస్తూరి పాల్గొన్నారు.

## చిరుతపులి సంచారం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపనపల్లి గ్రామ శివారులో గత కొన్ని రోజుల నుండి చిరుతపల్లి సంచరిస్తుండడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. సోమవారం విషయాన్ని ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో గ్రామాన్ని సందర్శించి చిరుతను పట్టుకునేందుకు బోన్‌ను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చాలా రోజుల నుండి బాపన్‌పల్లి గ్రామ శివారులోచిరుతపులి సంచారంచేస్తున్నట్లు గ్రామస్తులు చెప్పుకొచ్చారు. తాజాగా మేకలు మేపేందుకు వెళ్లిన మేకల కాపరి మేకనుసైతంపట్టుకెళ్లిందన్నారు. ఎంపిటిఓ తహసిల్దార్, పంచాయతీకార్యదర్శితో పాటుఫారెస్టు అధికారులు ఉన్నారు.

## పిల్లలమర్రి అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** పిల్లలమర్రి పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె పిల్లలమర్రి పర్యాటక కేంద్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై పర్యాటక, అటవి, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పిల్లలమర్రి చెట్టును ప్రారంభించిన తర్వాత పర్యాటకుల సంఖ్య పెరిగిందని, భవిష్యత్తులో ఇంకా పెద్ద మొత్తంలో పర్యాటకులు వచ్చేందుకు అవకాశం ఉన్నందున, పిల్లలమర్రి చెట్టు వద్ద ల్యాండ్ స్కేపింగ్, క్యాంటిన్ పునర్నిర్మాణం, ఆర్చి నిర్మాణం, సైన్స్ మ్యూజియం, ఆక్వేరియం, పిల్లల పార్కు వంటివి అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశించారు. అలాగే చెక్ డ్యాంలో తిరిగి బోటింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పర్యాటక శాఖ ఇంఛార్జి అధికారి యు. వెంకటేశ్వర్లు, డిఎఫ్ఓ సత్యనారాయణ, జిల్లా మత్స్యశాఖ అధికారి రాధారోహిణి, ఆర్కియాలజికల్, హెరిటేజ్ మ్యూజియం అసిస్టెంట్ డైరెక్టర్‌నాగలక్ష్మి, పర్యాటకశాఖడిప్యూటి ఇంజనీర్ పరుషవేది, ఏఎంఓ శ్రీనివాస్ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బ్లాక్‌డే

**జడ్చర్ల, సెప్టెంబరు23 ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బ్లాక్ డే సందర్భంగా జడ్చర్ల మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో వామపక్షాలు ప్రతిపక్ష పార్టీలు దేశ వ్యాప్తంగా ఈ లేబర్ కోడ్‌లను వ్యతిరేకించినప్పటికి బిజెపి కార్మిక వర్గానికి ద్రోహం చేయడానికి పూనుకున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో అయితే అమలులోకి తెచ్చారని, ఈ చట్టాల వలన రంగంలో కార్మిక వర్గ హక్కులకు ఉరి తాళ్లుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 23న బ్లాక్ పాటించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించబడ్డాయి. అందులో భాగంగా జడ్చర్లలో బ్లాక్‌డే నిర్వహించనున్నారు. కార్యక్రమంలో కెకృష్ణసాగర్, చెన్నకేశవులు, నర్సింలు, అరుణ్‌కుమార్, యాదమ్మ, దేవమ్మ, ఇందిరా, చిన్నమ్మ, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## చెరువులో దూకి వ్యక్తి మృతి

**గోపాల్‌పేట సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వాల్దాస్ మహేష్ గౌడ్ తండ్రి పేరు నాగేంద్రగౌడ్, వయస్సు 36 సంవత్సరాలు, కులం గౌడు, వృత్తి డ్రైవర్, అను వ్యక్తి ఆదివారం రోజు ఉదయం తొమ్మిదిన్నర గంటలకు మందుకు డబ్బులు కావాలని అడగగా తన భార్య అయిన నాగలక్ష్మి ఇవ్వడానికి నిరాకరించడంతో అతను ఆమెతో గొడవ పడి ఇంట్లో నుండి వెళ్లిపోయాడని, అదే రోజు సాయంత్రం ఆరు గంటల సమయంలో గ్రామస్థులు మృతుని తమ్ముడు నరేష్ గౌడ్, మృతుని భార్యకి ఫోన్ చేసి పెద్ద చెరువులో దూకినాడు అని చెప్పగా వెంటనే మృతుని భార్య, మృతుని తమ్ముడు గ్రామస్తులు సహకారంతో వెతకగా సోమవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటలసమయంలో మృతుని శవం లభ్యమయింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకుదరఖాస్తు రాగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట మండల పోలీసులు తెలిపారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

**పాన్‌గల్ సెప్టెంబర్23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామానికి చెందిన గంధం లక్ష్మయ్యకు ప్రభుత్వం నుంచి మంజురైన రూ. 2.50 లక్షల ఎల్‌ఓసి ని చెక్కును కాంగ్రెస్ మండల నాయకులు పుల్లారావు బాధితునికి సోమవారం అందజేశారు. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యల కు గురై శాస్త్ర చికిత్స జరిగింది. ప్రభుత్వాన్ని దరఖాస్తు చేసుకోగా ఎల్‌ఓసి మంజురు అయింది. ఎల్‌ఓసి మంజురు కోసం కృషి చేసిన పుల్లారావు మంత్రి జూపల్లి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ గౌడ్, రాజా గౌడ్, బాలకృష్ణ , దశరథం, లక్ష్మీ నారాయణ, మహేష్, శాలిమియా, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయిజ పట్టణంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**అయిజ 23, సెప్టెంబర్ ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సోమవారం హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో పాత బస్టాండ్ నుండి చౌరస్తా వరకు రాజకీయ పార్టీలు అతీతంగా నిరసన ప్రదర్శన్, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు హిందూ ధర్మ పరి రక్షణ సమితి వారు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామితో పెట్టుకున్న వారు ఎవ్వరూ బతికి బట్టకట్టలేదని, జగన్ అంధ: పాతాళానికి పడి పోవడానికి కారణం ఇదేనన్నారు. శ్రీహరి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధూప, దీపం నైవేద్య, సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి ఆచారి మాట్లాడుతూ ఆలయాలు నిర్వహణను వ్యాపారవేత్తలకు, రాజకీయ నాయకులు, కాకుండా మత పెద్దలు, భక్తులకు, హిందూ ధర్మ పరిరక్షణ సమితి వారికిఅప్పచెప్పతే ఇలాంటి ఇబ్బందులు ఉండవు, సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది అన్నారు. ర్యాలీలో హిందూ మత పెద్దలు, రాజకీయ నాయకులు, వివిధ వర్గాల నాయకులు, యువకులు, ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అవార్డు గ్రహీతకు సన్మానం

**చిన్నంబావి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న పెబ్బేరు మండలం యాపర్ల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న పలుస శంకర్‌గౌడ్‌ను చిన్నంబావి మండలం దగడపల్లి కాంప్లెక్స్ ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ హెడ్మాస్టర్ అవార్డు గ్రహీత పలుస శంకర్‌గౌడ్ దంపతులను దగడపల్లి కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, ఉపాధ్యక్షులు దగడపల్లి హైస్కూల్ తెలుగు కాంప్లెక్స్ సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా విద్యాశాఖకు శంకర్‌గౌడ్ చక్కటి సేవలందించడమే గాక సమాజ సేవలోనూ ముందుంటున్నారని కొనియాడారు. పాఠశాల అభివృద్ధి, బాల్య వివాహాలు, అక్షరదీక్ష, విలువలకార్యక్రమం లాంటి విద్యాశాఖకు సేవా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, కిశోర్, గోవింద్, శైలజ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### సిపిఎం మండల కార్యదర్శి కుందేన రాజేందర్‌గౌడ్

**చిన్నంబావి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి ఆర్టీసి బస్సులను కొల్లాపూర్ నుండి వయా చిన్నంబావి, పెబ్బేరు మీదుగా వనపర్తికి ఆర్టీసి బస్సు నడిపించాలని సిపిఎం పార్టీ చిన్నంబావి మండల కమిటి కార్యదర్శి కుందేన రాజేందర్‌గౌడ్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్, పెబ్బేరు రూటులో వనపర్తి జిల్లా కేంద్రానికి వేలాది మంది ప్రతిరోజు ప్రయాణం చేస్తుంటారని వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, వికలాంగులు, పెబ్బేరులో దిగి ఎక్కడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిదంగా వనపర్తి జిల్లా కేంద్రానికి రాకపోకలకు పెబ్బేరులో వనపర్తి, కొల్లాపూర్ చౌరస్తాలలో బస్సులు ఎక్కేటప్పుడు రద్దీగా ఉండడం వల్ల ప్రజలు తొందరపాటులో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని బస్సు టైర్ల కిందపడే ప్రమాదం ఉందని అధికారులకు సూచించారు. ఆర్టీసి బస్సులు నడపడానికి మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవ తీసుకుని ఆర్టీసి అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు వెంకటేష్, దర్గస్వామి, ఒగులన్న, శివుడులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

**కోయిల్‌కొండ, సెప్టెంబరు23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంకిళ్ల గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి మండల అధికారులు సోమవారం స్థల పరిశీలన చేశారు. నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ రాజా గణేష్, విద్యుత్‌శాఖ అధికారులు ఏడి చంద్రశేఖర్, మండల విద్యుత్ శాఖ అధికారి రఘుసింగ్, సివిల్ ఏఈ నరేష్ తదితరులు గ్రామానికి చేరుకుని నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. గ్రామానికి నూతన సబ్ స్టేషన్ మంజూరు చేసినందుకు పేటఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవిందర్, గ్రామస్తులు సాయిబన్నగౌడ్, ఏ. గోవర్ధన్‌రెడ్డి, సురెందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్టోరల్ ఫ్యూరిఫికేషన్

**వెల్దండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్తీక్‌కుమార్ బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని 35 బూత్‌లలో తప్పొప్పులను సరిచేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో మృతి చెందిన వారి పేర్లు, వేరే చోట స్థిరపడిన వారి పేర్లను ఫ్యూరిఫికేషన్ చేయాలన్నారు. డబుల్ ఓట్లను గుర్తించి ఒక ఓటును తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీటీ శ్రీనివాస్, బీఎల్‌ఓలు ఉన్నారు.

## కల్తీకి పాల్పడిన శిక్షకులను వెంటనే శిక్షించాలి

**వెల్దండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** కలియుగ వైకుంఠదైవమైన శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదాలను కల్తీకి పాల్పడిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి సోమవారం తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎస్ఐ కురుమూర్తిలకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ హిందు మనోభావాలతో ఆడుకున్న వ్యక్తులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో శ్రీధర్, విష్ణుగౌడ్, రమేష్, రామకృష్ణ, గెల్వయ్య, పాండుచారి దశరథం, వెంకటేష్, పాండు, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఆనంద్, అనిల్‌కుమార్, పరమేష్ తదితరులు ఉన్నారు.